సూపర్ పోలీస్ !

-కేసుల ఛేదనలో వేగమంతం -90 పర్సెంట్ రికవరీ - ఏటేటా రివార్డులే రివార్డులు

కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
క్లిష్టమైన క్రిమినల్ కేసుల ఛేధనలో జిల్లా పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుంటూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. తాండూరు సబ్‌డివిజన్‌లో క్రైమ్ పార్టీలో పనిచేస్తున్న టీమ్ చురుకైన పాత్ర పోషిస్తోంది. 2003 నుంచి 2009 వరకు వికారాబాద్ సబ్‌డివిజన్ టీమ్ అగ్రస్థానంలో నిలవగా ఐదారేండ్లుగా తాండూరు సబ్‌డివిజన్ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పవచ్చు. జిల్లా ఎస్పీలుగా పనిచేసిన అధికారులలో చాలామంది ఈ టీమ్‌ల బలోపేతానికి విశేష కృషి చేయగా, తాజాగా ఎస్పీ కోటిరెడ్డి కూడా క్రైమ్ పార్టీలను ప్రోత్సహిస్తున్నారు. దొంగతనాలు, హత్యలు, వాహనాల చోరుల ఆటకట్టించడంలో ఈ టీముల పాత్ర అమోఘం. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను పట్టించి సొత్తు రికవరీ సాధించిన కేసులు ఉన్నాయి. ప్రస్తుతం తాండూరులో పలు కీలకమైన క్లిష్టమైన కేసులు ఛేధించిన టీములో హెడ్‌కానిస్టేబుల్ అంజాద్, కానిస్టేబుళ్లు అగ్గనూర్ శివ, సాయప్ప, షబీల్ సమర్థవంతంగా పని చేస్తున్నారు. ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం, డీఎస్పీ శేఖర్‌గౌడ్ పర్యవేక్షణలో ఇన్స్‌పెక్టర్లు రాజేందర్‌గౌడ్, రాంబాబు సూచనలను పాటిస్తూ పలు కేసులు ఛేధించారు. పోలీసు జిల్లా ఆవిర్భావానికి ముందు, తర్వాత కొంతకాలం వరకు దొంగతనాల కేసుల్లో కేవలం దొంగలు మాత్రమే పట్టుబడేవారు. దోచుకున్న సొత్తులో 10 శాతం కూడా రికవరీ అయ్యేది కాదు. ఆదరబాదరగా దొంగలను రిమాండ్‌కు తరలించి ఛార్జ్‌షీట్ వేసిన దాఖలాలు ఉన్నాయి. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. దొంగలను పట్టుకోవడమే కాకుండా సొత్తును 100 శాతం రికవరీ చేయడం జిల్లా పోలీసుల పనితీరుకు నిదర్శనమని చెప్పవచ్చు. అంతేకాకుండా నిందితులపై గతంలో ఎక్కడైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో పరిశోధిస్తున్నారు. ఇటీవల తాండూరులో మోర్ సూపర్ మార్కెట్‌లో జరిగిన దొంగతనం కేసును రెండు రోజుల్లో ఛేధించారు. కర్ణాటక గ్యాంగ్‌ను పట్టుకోవడంతో ఈ టీమ్ సఫలీకృతులైనారు. అయితే, లోతైన పరిశోధన చేయడంతో ఈ నిందితులపై రెండు రాష్ట్రాలలో 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. తాండూరు పట్టణంలో ఓ రియల్ వ్యాపారి ఇంట్లో ఆగష్టులో జరిగిన దొంగతనం కేసులో 20 లక్షలు దోచుకుపోగా పోలీసులు వారిని గుర్తించడమే కాకుండా సొత్త నూటికి నూరు శాతం రికవరీ చేయడం గమనార్హం. దాంతో ఎస్పీ కోటిరెడ్డి క్రైమ్ పార్టీని అభినందించి వారికి రివార్డులు అందజేశారు. ఇటీవల చెన్గోముల్‌లో గొర్రెల దొంగతనం కేసు కూడా దాదాపు క్లిష్టమైనదే. క్రైమ్‌పార్టీ సమర్థవంతంగా పనిచేయడంతో ఛేధించగలిగారు. నిరుడు ఇరానీ గ్యాంగ్‌ను పట్టుకున్న పోలీసులు, అదే యేడాది పాత తాండూరులో 18 తులాల బంగారం రికవరీ కూడా చేశారు. రెండు వారాల క్రితం లారీ దొంగతనం కేసు, రెండేండ్ల క్రితం గ్రీన్ సిటీలో హత్య కేసు కూడా మిస్టరీలే. అయితే, అన్ని కోణాల్లో అన్వేషించి పీఠముడి విప్పగలిగారు. ఇలాంటి కేసులను ఛేధించాలంటే ఈ టీము ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతోంది. సెల్‌ఫోన్లు, టవర్, ఇంటర్‌నెట్ ద్వారా కరుడుగట్టిన నేరస్తులను పట్టుకుంటున్నారు. దేశంలో ఏ మూలన ఉన్నా టీములు బయలుదేరి అనేక అంతర్‌రాష్ట్ర ముఠాలను పట్టుకోవడంలో సత్ఫలితాలు సాధించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారి చిట్టా ఈ టీము వద్ద భద్రంగా ఉండటం గమనార్హం. అప్రమత్తంగా ఉండటం, పొరుగు రాష్ట్రాల పోలీసులతో సత్సంబంధాలు నెలకొల్పడం, పలుచోట్ల ఇన్ ఫార్మర్లను పెటుకొని సొంత ఖర్చులతో వారికి నగదు అందజేసి విషయం రాబడుతున్నారు. సమర్థ వంతంగా పనిచేస్తున్న పోలీసు టీములకు అనేక రివార్డులు వచ్చినా ఇప్పటి వరకు సేవా అవార్డులు దక్కకపోవడం గమనార్హం.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

గంజాయి పట్టివేత...నిందితుల అరెస్టు

షాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త : 80 కేజీల గంజాయిని పట్టుకుని, నిందితులను అరెస్టు చేసిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సర్దార్‌నగర్ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలికి చెందిన ఆశోక్, సతీష్ భోస్లే ఇద్దరు స్నేహితులు గంజాయి విక్రయించి, సులభంగా డబ్బు సంపాదించవచ్చు అని మహారాష్ట్రకు చెందిన రమేష్, రజినీకాంత్, బాలాజీ, కర్ణాటకకు చెందిన హరీష్‌లతో పరిచయం ఏర్పడింది. వీరందరు కలిసి గంజాయి సరఫరా చేసేవారు. సెప్టెంబర్ 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశాఖ పట్నం సమీపంలోని హుకుంపేటకు వెళ్లాం అని అనుకుని టయోటా ఇన్నోవా కారులో ఎక్కి బల్కి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా సమీపంలో హుకుంపేటకు వచ్చి రమేష్ సతీష్‌కు డబ్బులు ఇస్తానని ఒప్పుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదిన 80కిలోల బరువున్న గంజాయి 40ప్యాకెట్లు తీసుకుని షాద్‌నగర్, షాబాద్, చేవెళ్ల మీదుగా బాల్కీకి వెళ్తుండగా సర్దార్‌నగర్ గ్రామ శివారులో షాబాద్ పోలీసులు, ఎస్‌వోటి రాజేంద్రనగర్ పోలీసులు వీరిని పట్టుకుని 40గంజాయి ప్యాకెట్లు స్వాదీనం చేసుకున్నారు. వీటి బరువు 80కిలోలు, 4సెల్‌ఫోన్‌లు, టయోట ఇన్నోవా కారును స్వాదీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆదర్శ గ్రామంగా మురహరిపల్లి : మంత్రి మల్లారెడ్డి

-గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనం ప్రారంభం
-మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణ
- దాతల చేయూతతో ప్రగతి
-గ్రామ సర్పంచ్ భాస్కర్‌ను అభినందించిన మంత్రి

మురహరిపల్లి నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగ జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న సర్పంచు ధార భాస్కర్, జడ్పీటిసి అనితలాలయ్య, తదితరుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 2, ప్రభాతవార్త
మురహరిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో, మెరుగైన సౌకర్యాలతో ఆదర్శ గ్రామంగ నిలుస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మురహరిపల్లి గ్రామ సర్పంచు ధార భాస్కర్‌ను మంత్రి మల్లారెడ్డి అభినందించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని మురహరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహాత్ములు జాతిపిత మహాత్మాగాంధీ, స్వామి వివేకానంద, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పంచాయతీ స్థలం దాత తిలకం గోపాల్ ల విగ్రహాలను జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజున మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎఆర్ఇజిఎస్ నిధులు 20లక్షల రూపాయలతో మురహరిపల్లి గ్రామపంచాయతీ నూతన కార్యాలయం భవనాన్ని నిర్మించటంతో దాన్ని మంత్రి ప్రారంభించారు.సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. అదే విధంగ నూతన గ్రామ పంచాయతీ స్థలాన్ని దాత స్వర్గీయ తిలకం గోపాల్ కుమారుడు తిలకం ప్రవీణ్‌కుమార్ అందజేయటంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుకున్నామని ఆయనకు గ్రామ సర్పంచు ధార భాస్కర్ దన్యవాదాలు తెలిపారు. స్థలం, పర్నిచర్, విగ్రహాలు, సిసి కెమెరాలు, కమాన్ ఏర్పాటుకు సహకరించిన దాతలు ప్రవీణ్‌కుమార్, శరత్‌రావు, పెద్ది రాజు, ప్రభాకర్‌రెడ్డి, బాలనర్సింహ్మలకు సర్పంచు ధార భాస్కర్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగ పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మురహరిపల్లికి చేరువలో ఫార్మా కంపెనీలు రావటం శుభపరిణామమని అన్నారు. ఐటి కన్నా ఫార్మాకు డిమాండ్ పెరిగిందని ఆయన అన్నారు. గ్రామానికి చేరువలో ఉన్న జీనోమ్‌వ్యాలీకి (ఫార్మా,బయోటెక్‌లకు) దేశంలోనే మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో మంచి అభివృద్ధి, ఉపాధి అవకాశాలు ఉంటుందన్నారు. మురహరిపల్లి గ్రామ పరిధిలో నగరంలోని పేదల కోసం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వం నిర్మించిందని దీనిలో స్థానిక మురహరిపల్లి గ్రామ పేదలకు 10శాతం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందేలా కృషి చేస్తానని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. గ్రామానికి దళితబంధును దళితులకు ఇవ్వటం జరిగిందని, జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. మురహరిపల్లి గ్రామంలో పల్లెప్రకృతివనం, డంపింగ్‌యార్డు, వైకుంఠదామం, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, నూతన గ్రామపంచాయతీ భవనం అభివృద్ధి పనులు జరిగి ఆదర్శ గ్రామంగ మారిందని, మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయటం, దాతలు సహకరించటం ప్రశంసనీయమని అన్నారు. గ్రామ సర్పంచు ధార భాస్కర్ మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామ ప్రజాప్రతినిధుల, అధికారుల, గ్రామ ప్రజల అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని, గ్రామ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో అర్హులైన నిరుపేదలకు ఆ ఇండ్లు కేటాయించాలని మంత్రి మల్లారెడ్డిని కోరగ ఆయన స్పందించి 10శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి మల్లారెడ్డి పలువురు సర్పంచు భాస్కర్‌ను, ఉపసర్పంచు జైపాల్‌రెడ్డిని,గ్రామ వార్డు సభ్యులను, పలువురు దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ధార భాస్కర్, ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి, ఉపసర్పంచు జైపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు, కార్యదర్శి బాష, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,ఎంపిటి మంగతాయారు, వైస్‌ఎంపిపి సుజాత, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్, రాష్ట్ర గిరిజన నాయకులు ఎ.ధన్‌రాజ్‌నాయక్, మండలాల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సర్పంచులు సుజాత, జి.కవితవేణు గోపాల్‌రెడ్డి,కృపాకర్‌రెడ్డి, తుర్కపల్లి ఉపసర్పంచు యూసుప్‌బాబు, పలువురు గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

.గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం ప్రారంభంతో పాటు మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణ జరిగిన దృశ్యం

'పట్నం' కాంగ్రెస్‌లో టిక్కెట్టు టెన్షన్

- సమయం దగ్గరపడుతుండటంతో హస్తం ఆశావాహుల్లో ఆందోళన
- నియోజకవర్గంలో ముగ్గురు పేర్లు ఫైనల్
-ఢిల్లీకి పంపిన స్క్రీనింగ్ కమిటీ
- గాంధీభవన్ టూ ఢిల్లీకి పయనమైన ఆశావాహులు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:
అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ నేతల్లో టెన్షన్ మొదలయ్యింది.టిక్కెట్టు ప్రకటించే సమయం దగ్గపడుతుడటంతో కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్టు ఆశిస్తున్న అభ్యర్థులకు టెన్షన్ పట్టుకుంది.ఆశావాహులు ఎలాగైనా టిక్కెట్టు సాధించాలని అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తొలిజాబితాలో 70 మంది పేర్లను ప్రకటించనున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు.గడ్‌ఫాదర్లకోసం ఢిల్లీకి పయనమవుతున్నారు.హస్తం గర్తుపై పోటీ చేయడానికి కాంగ్రెస్ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.ఇటు గ్రాంధీభవన్ టూ జాతీయ స్థాయి నేతలతో ప్రయత్నాలు చేస్తున్నారు.కాంగ్రెస్ తరపున పోటిచేయడానికి ఆసక్తి ఉన్నవారి నుంచి ధరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే.ఇబ్రహీంపట్నం నుండి ఆరుగురు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది.దరఖాస్తులు చేసుకున్న వారిలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి,మాజీ ఎంపిపి మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, ఈసి శేఖర్ గౌడ్(మామ), కొత్తకుర్మ మంగమ్మ,శివకుమార్‌లు ఉన్నారు.కాగ ఇందులో నుండి స్క్రీనింగ్ కమిటీ పూర్తిగా జల్లెడ పట్టి నలుగురి పేర్లను ఫైనల్ చేసి డిల్లీకి పంపినట్లు సమాచారం.దీంతో కాంగ్రెస్ టిక్కెట్ ఆశావాహుల్లో టెన్షన్ మొదలయ్యింది.ఇబ్రహీంపట్నం నుండి టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి,మాజీ ఎంపిపి మర్రి నిరంజన్ రెడ్డి,దండెం రాంరెడ్డి,ఈసి శేఖర్ మామ పేర్లను స్క్రీనింగ్ కమిటీ ఫైనల్ చేసి డిల్లీకి పంపి ఉండవచ్చని ఆ పార్టీ సీనియర్లు చెబుతున్నారు.టిపిసిసి అధ్యక్షులు రెవంత్‌రెడ్డి చేతుల్లో మల్‌రెడ్డి రంగారెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండతో మర్రి నిరంజన్‌రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశిస్సులతో దండెం రాంరెడ్డి,బిసి కార్డుతో భట్టి విక్రమార్కను నమ్ముకున్న ఈసి శేఖర్ గౌడ్(మామ)లు జాతీయ స్థాయిలో తమకే టిక్కెట్టు కేటాయించాలని పైరవీలు చేస్తున్నారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నం నుండి సర్వేల ప్రకారం తనకే టిక్కెట్టు వస్తుందని కొత్తకుర్మ మంగమ్మ,శివకుమార్‌లు సైతం ప్రచారం చేసుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో తాను పోటీ చేస్తానని టికెట్ తనకే వస్తుందనే ధీమాతో మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రచారాన్ని మొదలు పెట్టారు.దండెం రాంరెడ్డి తనకే ఇబ్రహీంపట్నం టిక్కెట్టు వస్తుందని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు.ఇలా ఎవరికి వారే టిక్కెట్టు తనకే వస్తుందని ప్రచారం చేసుకొవడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ క్యాడర్‌లో కన్‌ఫ్యూజన్ మొదలయ్యింది.దీంతో టిక్కెట్ ఎవరిని వరిస్తుందోనని అభ్యర్థులతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకుల్లో హైటెన్షన్ మొదలయ్యింది.

ఇంటి స్థలాల సమస్యను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళతా

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

శంకర్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:
శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రద్దు చేసిన ఇంటి స్థలాల సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.130.79 కోట్లతో నిర్మించిన 1512 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సిఎం కెసిఆర్ పేదలకు సొంతింటి కలను నెరవేరుస్తున్నారని అన్నారు. నగరంలో కార్వాన్, యాకుత్‌పురా ప్రాంతాలకు చెందిన వారికి ఇండ్లు కేటాయించడం జరిగిందని వివరించారు. ఇండ్లు పొందిన లబ్దిదారులు ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇళ్లను అమ్ముకుంటే రద్దు చేసి స్థానికులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శంకర్‌పల్లి పంచాయతీగా ఉన్న సమయంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ సురేందర్, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, చాకలి అశోక్, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హస్తంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం : వీర్లపల్లి శంకర్

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 2, (ప్రభాతవార్త) :
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి జరగాలంటే అది కేవలం హస్తంతోనే సాధ్యమవుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 24, 25, 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత పర్యాటన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఆయా కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రచారం కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోనియమ్మ తెలిపిన గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించడానికి ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టామని, అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి పేద ప్రజల కష్టాలు తీర్చుతామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టలు పడుతున్నారని, వారి బాధలను, కన్నీరు తీర్చడానికే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత పాలన కొనసాగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్ని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గాంధీజీ ఆశయాలను, ఆదర్శంగా తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్,అక్టోబర్ 02, ప్రభాతవార్త:
జాతీపిత మహత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. సోమవారం మాహత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో గాంధీజీ చిత్ర పటానికి అయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యాగ్రహమే అయుధంగా అహింస,శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం ఏఓ అమరేందర్, మెప్మా పిడి రవికుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

5న మంత్రి కెటిఆర్ రాక

-ఏర్పాట్ల కోసం మైదానం పరిశీలించిన నాయకులు
-ప్రారంభం కానున్న గ్రామపంచాయతీ భవనం

నందిగామ అక్టోబర్2,ప్రభాతవార్త :
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఈనెల 5వ తేదిన ముహుర్థం ఖరారు.చేసినట్లు సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ తెలిపారు. గురువారం జరిగే ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి పరిశ్రమలు,పురపాలక శాఖ మంత్రి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు.మంత్రి రాక సందర్భంగా హెలీప్యాడ్ దిగడం కోసం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు పాత్లవత్ మిట్టు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్ల కోసం మైదానాన్ని పరిశీలించారు.యుద్ధప్రాదిపదికన ఏర్పాట్ల పనులను వేగవంతం చేశారు.గురువారం ఉదయం చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవనంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ,మహాత్మ గాంధీ,అంబేద్కర్‌ల మహనీయుల విగ్రహాలను ప్రారంభిస్తారని చెప్పారు.ఏర్పాట్లను పరిశీలించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు తులసిరాం చౌహాన్,విస్లావత్ గోఆపల్,పాత్లవత్ కిషన్, జెట్టావత్ రాందాసు,జెట్టావత్ జాంప శ్రీను నాయక్,జెట్టావత్ లక్ష్మణ్, మేగావత్ రవి,సురేందర్,రాంమోహన్,కుక్కల్ల కుమార్, ఉన్నారు.

మంత్రి కెటిఆర్ రాకకోసం హెలీప్యాడ్ మైదానాన్ని పరిశీలిస్తున్న నాయకుల దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే గ్రామాలభివృద్ధి

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
-రూ. 4.32 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
-పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
-సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం, అక్టోబర్ 2 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని యాచారం, తక్కలపల్లి, కేసీతండా, మంథన్‌గౌరెల్లి గ్రామాల్లో రూ. 4,32, 30,000 నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్క కుటుంబం లబ్ది పొ ందుతుందని వివరించారు. అభివృద్ధి, సంక్షేమ ం అనేవి రెండు కళ్లతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం, సీసీ రోడ్లు, నర్సరీల పెంపకం, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డు పనులు పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలంతా టిఆర్ఎస్ వైపు ఉన్నారని ఆయన తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపిపి కొప్పు సుకన్యభాష, జడ్పీటీసి చినోళ్ల జంగమ్మ యాదయ్య, డీఈ శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఏఈ ఉస్మాన్, ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కంబాలపల్లి సంతోష, విజయలక్ష్మి, మారు, ఎండి హబీబుద్దీన్, చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు కొర్ర జ్యోతి, సుమలతమ్మ, ఈశ్రత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు శంకర్‌నాయక్, కారింగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో దొంగల బీభత్సం

-పోలీసులు నిర్లక్ష్యం

పరిగి అక్టోబర్2,ప్రభాతవార్త :
పరిగి మున్సిపల్ పరిధిలో టీచర్స్ కాలనీలో పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఇంట్లో దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి రెండు బీరువాలు తాళాలు పగలగొట్టి నాలుగు లక్షల రూపాయలు, 8తులాల బంగారం

గాంధీజీ ఆశయాలు ఆదర్శనీయం

పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగత్స్య తదితరులు.

చౌదరిగూడలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

ఘట్‌కేసర్ మండలంలో...

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: గాంధీ చూపిన శాంతి, అహింస, సత్యం అనే మర్గాలు ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగత్స్య అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన అదనపు కలెక్టర్ గాంధీ 154 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ ఆశయసాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయి రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు అబ్బవతి నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, కాచవాని సింగారం, కొర్రెముల గ్రామాల్లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓ. వెంకటేశ్ గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ బొడ్డు వినోద, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, డొంకెని బిక్షపతి గౌడ్, కె. వీరేశం, బి. శ్రీనివాస్ గౌడ్, యేరుకల దుర్గారాజు గౌడ్, మన్యం, పి. బాబు, బాస్కర్, బొడ్డు నాగార్జున పాల్గొన్నారు.

చౌదరిగూడలో...

ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: అహింసామార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండల చౌదరిగూడలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోని గాంధీ చిత్రపటానికి సర్పంచ్ పూలమాళ వేసిన అనంతరం గాంధీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడాలని సర్పంచ్ రమాదేవి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, గ్రామకార్యదర్శి శశికుమార్, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, వార్డుసభ్యులు పసులాది నవ్య, బండ్లగూడెం వాణీ, బైరు లక్ష్మణ్ గౌడ్, రడమల్ల బోజిరెడ్డి, పులకంటి సంయుక్త, బిలకంటి స్వాతి, కోఆప్షన్ సభ్యులు అల్వాల వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ..

శామీర్‌పేట, అక్టోబరు 2,ప్రభాతవార్త : శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాలను పలువురు నాయకులు నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీలోనూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో కాంగ్రెస్ నాయకులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీనిలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు టి.శంకర్‌గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు వి.మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు పెండెం లక్ష్మినారాయణ, పి.ధర్మారెడ్డి,ఎండి జాఫర్, పి.బాల్‌రాజు, జి.పాండుగౌడ్, టి.జగన్, నక్క మల్లేశ్‌గౌడ్, టి.పాండు, కె.యాదగిరి, పి.స్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శామీర్‌పేటలో సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ సూచనల మేరకు పలువురు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని పలు గ్రామాల్లో,వార్డులలో గాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించి పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు నివాళులు అర్పించారు.

దేవరయాంజాల్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహంకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాలులు అర్పించిన దృశ్యం

శామీర్‌పేటలో సిపిఐ నాయకులు మహాత్మాగాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించిన దృశ్యం

తెలంగాణ మహాత్మగాంధీ కెసిఆర్ : మంత్రి మల్లారెడి

మేడ్చల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :

తెలంగాణ మహాత్మగాంధీ కేసీఆర్ అని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ మహాత్మాగాంధీ విగ్రహాన్ని గాంధీజయంతి సందర్భంగా సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన వ్యక్తి గాంధీ అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్ తెలంగాణ గాంధీ అని అన్నారు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీజీ కలలు కన్న ఆశయాలను పూర్తి స్థాయిలో నిజం చేసిన గొప్ప వ్యక్తి మన కేసీఆర్‌అని కొనియాడారు. నేడు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉపించని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను సంతోష పెట్టడంతో పాటు కష్టలు తీరుస్తున్న ముఖ్యమంత్రి రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. గుండ్లపోచంపల్లి గ్రామంలో భారీ స్థాయిలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసి ఇక్కడి నాయకులు ఆదర్శంగా నిలిచారని అన్నారు. తాను ఇంతవరకు గాంధీ విగ్రహాన్ని ఎక్కడా చూడలేదని అదే విధంగా గతంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం సైతం రాష్ట్రంలో అతి పెద్ద విగ్రహంగా ఉందని స్థానిక నాయకులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి చైర్మెన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, జడ్పీటీసీ అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జేకే శైలజహరినాథ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజమల్లారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయానంద రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్ రెడ్డి,మల్లిఖార్జున్ ముదిరాజ్, పెంటయ్య, వీణ, సుధాకర్‌లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

అవుశాపూర్ గ్రామంలో మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా ఐదేసి వేల రూపాయలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన నలుగురికి ఒక్కోక్కరికి ఐదేసి వేల రూపాయల చొప్పున 20 వేల ఆర్థిక సహాయం సోమవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పి. కొండల్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసినట్లు కొండల్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన పి. జయమ్మ, బి. రాములు, డి. శంకరయ్య, జి. నర్సింహలు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఐదేసి వేల రూపాయల చొప్పున నగదు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని ఐలయ్య యాదవ్, జిల్లా రైతు సంఘం సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ రమేశ్, మాజీ ఎంటీపీసీ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యుడు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, స్థానిక నాయకులు రాయల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం..మానసిక ఉల్లాసం

ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: క్రీడలలో రాణించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎదులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన త్వైకాండో పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర త్వైకాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ పరీక్ష కార్యమ్రం నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ఎంపిపి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపిపి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో త్వైకాండో అసోసియేషన్ నిర్వహకులు కెపి.హనుమంతు, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, సహకార సంఘం మాజీ డైరక్టర్ గాయరు విశ్వనాథం, నాయకులు నాగరాజు, గుండె అర్జున్, గ్యార నాగరాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఘట్‌కేసర్ కోసం అందరూ సహకరించాలి

ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: పచ్చధనం-పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజల భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ పరిసరాల్లో స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా స్వచ్ఛ తహీసేవ-స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆదివారం మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదానం చేశారు. బస్‌టెర్మినల్ ప్రాంతంలో చీపుర్లు పట్టి చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వినియోగంచకూడదని చెత్తను బయట వేయకుండా చెత్త బుట్టల్లోనే వేయాలని వారు సూచించారు. ఘట్‌కేసర్ పట్టణం చెత్త రహితంగా చేసి పరిశుభ్రమైన పచ్చని వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, సెయింట్ అంథోనీస్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాటు పనులను వేగవంతం చేయాలి

చెరువును పరిశీలిస్తున్న కాంటేకార్ మధుమోహన్, తదితరులు.

మహేశ్వరం, అక్టోబర్ 02(ప్రభాతవార్త) :

తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల పెద్ద చెరువుపై జరుగుతున్న సుందరీకరణ అభివృద్ధి పనులను చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ సోమవారం పరిశీలించారు. రావిరాల రెండో వార్డులో పెద్ద చెరువు పై హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సుందరీకరణ అభివృద్ధి పనులలో భాగంగా బతుకమ్మ ఘాట్ పనులను కట్టమైసమ్మ ఆలయం వద్ద వ్యూ పాయింట్ పనులను వేగవంతవ చేయాల్సిందిగా సంబందిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సద్దుల బతుకమ్మ దగ్గరలో ఉందని ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున్న వస్తారని కావున త్వరగా పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్‌తో మాట్లాడడం జరిగిందని తెలిపారు.

ఘనంగా సుదర్శన హవనం..ఆచార్యులకు పూజ

ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో శ్రీసుదర్శన హవనం ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య హోమం జరిపి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. తమిళనాడు శ్రీవిల్లిపుత్తూరు అండాళ్‌కోవెల నుంచి పెరియాళ్వార్/విష్ణుచిత్తుల వంశస్తులు ఆచార్యులు శ్రీసుదర్శన ఆనందరామకృష్ణన్ స్వామి ఆలయానికి వచ్చేశారు. వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు ఆయనకు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా స్వామి ఆలయాన్ని సందర్శించి గోదారంగమన్నార్‌స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు తిరువడందం పోరెత్తి, అంబారీపేట్ వంశస్తులు సుదర్శన ఆచార్యులతో మాట్లాడి పూజలు చేశారు. ఈకార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వైష్ణవులు, పెద్ద సంఖ్య భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో సుదర్శన చార్యులకు స్వాగతం పలుకుతున్న ధర్మకర్తలు

షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

- టీపీసీసీ సెక్రటరీ ఆలుగడ్డ ప్రవీన్‌యాదవ్

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్, తదితరులు.

షాద్‌నగర్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త) :

రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని టీపీసీసీ సెక్రటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని పురవీధుల వెంట ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించుకుంటూ అధికారంలో వస్తే వంద రోజుల్లోనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేలా కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. అదేవిధంగా అధికార పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేఖ పాలనకు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వడ్డెర కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

నియామకప త్రం అందజేస్తున్న వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్

ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ వడ్డెర సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎంపిక చేశారు. మర్రిపల్లిగూడలో జరిగిన సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్ పాల్గొని కమిటీని ఎంపిక చేశారు. ఎన్ఎఫ్‌సీ నగర్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా వరికుప్పల మహేశ్వరిని ఎంపిక చేసి ఆమెకు వెంకటేశ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ వడ్డెరలు ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తాచాటాలని సూచించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు పైళ్ల అండాలు, కమలమ్మలు మహేశ్వరీని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈసమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు బోదాసు వెంకటేశ్, శివరాత్రి ప్రసాద్, శ్రీకాంత్, వెంకటేశ్, నర్సింహ్మ, గురవయ్య, అంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొడంగల్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

కొడంగల్,అక్టోబర్ 2ప్రభాతవార్త : కొడంగల్ మండలంలో మంగళవారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, గనులు,భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు.మండలంలోని రుద్రారం గ్రామంలో మధ్యాహ్నం 1గంటకు (రూ.350లక్షలు) నూతన నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అలాగే రుద్రారంలో రూ.20లక్షలతో చేపట్టనున్న చర్చి,రూ.5లక్షలతో నిర్మించనున్న కబ్రస్థాన్ ప్రహరిగోడ, రూ.15లక్షలతో నిర్మించనున్న మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అనంతరం మండలంలోని పాటిమీదిపల్లి-రుద్రారం బీటీ రోడ్డు(270లక్షలు) పనులకు శంకుస్థాన చేస్తారని తెలిపారు.అలాగే పాటిమీదిపల్లిలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.అనంతరం 3 గంటలకు నాగారం-రుద్రారం బీటీ రోడ్డు(రూ.60లక్షలు)ను ప్రారంబిస్తారన్నారు.అనంతరం 4 గంటలకు మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంబిస్తారని తెలిపారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి

శంకర్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

మైనర్ బాలికపై యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన గౌతమ్ శంకర్‌పల్లిలోని హనుమాన్ నగర్‌కాలనీలో నివాసం ఉంటూ ఓ మైనర్ బాలికపై కన్నేశాడు. ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి నమ్మించి గత నెల 14న బయటకు తీసుకెళ్లాడు. అక్కడ కుంకుమ బొట్టు పెట్టి మనిద్దరికి పెళ్లి అయ్యిందని నమ్మబలికి బాలికను శారీరకంగా అనుభవించాడు. ఆ తర్వాత బీహార్ తీసుకెళ్లి అక్కడ పూలదండ మెడలో వేసి మళ్లీపెళ్లి అయ్యిందని నమ్మించి పలుసార్లు శారీరకంగా అనుభవించాడు. బాలిక తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

నగర వాసులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ

-రాంపల్లిలో నిర్మించిన ఇండ్లను ప్రారంభించిన వైనం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

కీసర, అక్టోబరు 2, ప్రభాతవార్త

జిహెచ్ఎంసి పరిధిలోని చార్మినార్, మలక్‌పేట్, ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను లబ్దిదారులకు డ్రా ద్వారా ఎంపిక చేసి సర్టిఫికెట్స్‌ను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. సోమవారం కీసర మండలంలోని నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను మంత్రి మల్లారెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలను మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారులకు డ్రా తీసి వారికి పట్టాసర్టిఫికెట్లను అందజేశారు. ఆ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 3,450మంది లబ్దిదారులకు డ్రా ద్వారా ఆ ఇండ్లను అలాట్ చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను సిఎం కెసిఆర్ కట్టించటం జరిగిందని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగ తెలంగాణలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలోనూ ఎక్కడ కూడ లేవన్నారు. సిఎం కెసిఆర్ పేదల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని నిరుపేదల కోసం 10శాతం ఇండ్లు ఇవ్వాలని మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకవెళ్లామన్నారు. త్వరలోనే స్థానికులకు అవి అందనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను లబ్దిదారులకు (సర్టిఫికెట్స్‌ను) పంపిణీ ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు

కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 2, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు నందికంటి శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు తన రాజీనామా పత్రాన్ని పంపారు. తన రాజీనామాను ఆమోధించాలని నందికంటి శ్రీధర్ కోరారు. అయితే తాను మల్కాజ్‌గిరి అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయటానికి తనకు ప్రజల్లో అనుకూలంగ ఉన్నప్పటికీ, తాను పార్టీ కోసం పనిచేస్తూ ఉన్నా, బిసి సామాజిక వర్గానికి చెందిన వాన్ని కాపటంతోనే కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కొత్త వారికి ఓసిలకు మైనంపల్లి హన్మంత్‌రావుకు టికెట్ ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు చూపుతున్న ప్రత్యేక శ్రద్దను చూపటంతో తాను మానసికంగ కలతకు గురికావటం జరిగినట్లు, కాంగ్రెస్ పార్టీలో తనకు న్యాయం జరగటం లేదని భావించి తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 1994నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగ ఇప్పటి వరకు పనిచేస్తూ వస్తున్నానని, తాను పార్టీలు మారకుండ కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తున్నట్లు తెలిసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడ తనకు న్యాయం చేయకపోవటం అన్యాయం చేస్తుందని భావించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. మరీ కాంగ్రెస్ అధిష్టానం స్పందిస్తుందా నందికంటి శ్రీధర్ భవిషత్ రాజకీయ నిర్ణయం ఎలా ఉంటుందో మరీ వేచి చూడాల్సిందే మరీ..

శామీర్‌పేటలో అంగన్‌వాడీల వంటా వార్పు

శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించిన అంగన్‌వాడి టీచర్లు,హెల్పర్లు,పాల్గొన్న సిఐటియు నాయకులు

శామీర్‌పేట, అక్టోబరు 2, ప్రభాతవార్త

అంగన్‌వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవటం అన్యాయమని, సమ్మె చేస్తున్నా, నిరసనలు తెలుపుతున్నా, ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవటం శోచనీయమని శామీర్‌పేట మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప పేర్కొన్నారు. సోమవారం అంగన్‌వాడి టీచర్లు,హెల్పర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కార్యాలయం గేట్ వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి న

చాకలిధని గుట్ట తండాలో మహాత్ముని జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ,ప్రజాప్రతినిధులు, అధికారులు

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని గాంధీ విగ్రహానికి స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి.ఆయన వెంట సీనియర్ నాయకులు కొత్తకుర్మ శివకుమార్,జెడ్పిటిసి మహిపాల్,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కప్పరి ప్రవంతివందు,కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్ ఉన్నారు.

గాంధీజి చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళులు అర్పిస్తున్న శ్రీనివాస్ గుప్తా

గాంధీజి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆమనగల్లులో గాంధీజయంతి వేడుకలలో పాల్గొన్న ఓటీసీ కమీషన్ మాజీ సభ్యుడు ఆచారి, చిత్రంలో చైర్మన్ రాంపాల్, దుర్గయ్య, విగ్రహదాత వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఉన్నారు.

పత్యనాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ అనురాధపత్యనాయక్

మహరాజ్‌పేట్‌లో గాంధీ విగ్రహానికి పూలదండలు వేసిన మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య తదితరులు.

గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న మహేశ్వరం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సునీత అంద్యనాయక్,తదితరులు.

మహనీయుల త్యాగం చిరస్మరణీయం

నందిగామ మండలంలో...

నందిగామ అక్టోబర్2,ప్రభాతవార్త : శాంతి,అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానీయుల జీవితం చిరస్మరణీయమని పలువురు నాయకులు కొనియాడారు.భారత జాతిపిత మహాత్మగాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి వేడుకలను నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన నందిగామలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహాత్ముని జయంతి వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పాల్గొని నివాళులర్పించారు.రంగాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ ,నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్, నాయకులు జింకల చంద్రశేఖర్ కల్వకొలు శేఖర్ గౌడ్‌లు పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చాకలిధనిగుట్ట తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తులసిరాం,విస్తావత్ గోపాల్,కిషన్ నాయక్,విజయ్ నాయక్, గబ్రు నాయక్,లింబ్యా,గణేష్, మెగావత్ రవి కుమార్, చందర్,పరుశరాం, మహేందర్,పాత్లవత్ శ్రీను నాయక్, సీతారం తదితరులు మహాత్మునికి జోహార్లు అర్పించారు. మేకగూడ గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి సర్పంచ్ పాండురంగారెడ్డి ,ఎంపిటిసి రాజు నాయక్, సూక్యా నాయక్,చిగుర్లపల్లి దామోదర్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తలకొండపల్లి మండలంలో...

తలకొండపల్లి అక్టోబర్2,ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు.సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య ,కో ఆప్షన్ సభ్యుడి ఇమ్రాన్,ఎపిఓ రఘు,ఎపివో కృష్ణయ్య,సూపరిడెంట్ శ్యాంసుందర్,వార్డు మెంబర్లు,నాయులు,మండల పరిషత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వేల్జాల్ గ్రామంలో...మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ 154వ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సినయర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎంపిటిసి అంబాజీ ,ఉప సర్పంచ్ ఎంఎ ఆజిజ్ ,వార్డు సభ్యులు గోదా శ్రీరాములు యాదవ్,శివ విజయ్ కుమార్,యాదయ్య ,శ్రీనివాసులు,పంచాయతీ సెక్రెటరీ శరత్ నాయకులు జంగయ్య,బంధులాల్ కున శేఖర్,సూరిశెట్టి, భాస్కర్, యాదగిరి,సంపత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో...

యాచారం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ పోరాటం మరువలేనిదని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మహాత్మునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సత్యనారాయణ, అలంపల్లి యాదగిరి, నాల్ల మురళీకృష్ణ, తడకమళ్ల శిరీష, నాల్ల నర్సింహ, పొద్దుటూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ మండలంలో...

కొత్తూర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఎదగాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శరత్ చంద్రబాబు, సర్పంచ్ రవినాయక్, ఉపసర్పంచ్ పిన్నింటి హరిత,దశరథ్‌నాయక్, జయేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

షాబాద్ మండలంలో...

షాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలో టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామెన భీం భరత్, టీపీసీసీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ అధ్యక్షుడు మాణిక్యంగౌడ్, డీసీసీ జనరల్ సెక్రటరీ భార్గవరాం, మాజీ సర్పంచులు బర్ల యాదయ్య, సత్యనారాయన, కేసారం చెన్నయ్య, ముక్కు రవి, సీనియర్ నాయకులు ఆశ్వక్‌పాషా, సంతోష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, కెవైసీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందవాడ సుదర్శన్, కొత్తూర్ రఘు, పుట్ట రాజు, ఆనంద్, పోచయ్య, కృష్ణయ్య, ప్రభాకర్, రవీందర్, రాంచెంద్రయ్య, ప్రవీణ్, నరేష్‌గౌడ్, కుమ్మరి శేఖర్, నర్సింలు, బాల్‌రాజ్, మల్లేష్, అంజయ్య, యాదయ్య, శ్రీరామ్, దయాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

మహాత్ముడు కలలుగన్న ఆశయాలు నెరవేరినప్పుడే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా అన్నారు.సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతిలను పురస్కరించుకుని షాబాద్ చౌరస్తాలో షాబాద్ సర్పంచ్ తమ్మలీ సుబ్రమణ్యేశ్వరిరవీందర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా హైతాబాద్, చందన్‌వెల్లి, తాళ్లపల్లి తదితర గ్రామాల్లో వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఆశోక్, నాయకులు ఆస్మత్‌పాషా, దండు రాహుల్‌గుప్తా, మంగలి కుమార్, సాయిరాం, దండు కృష్ణ, బాల్‌రాజ్, ఇమ్రాన్, మాధన్‌గుప్తా, గౌరీ, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

మహేశ్వరం మండలంలో....

మహేశ్వరం, అక్టోబర్ 02(ప్రభాతవార్త) : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సునీత అంద్యనాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వజ్రలింగం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సునీత అంద్యనాయక్ విచ్చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సుదర్శన్ యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ స్వర్ణకంటి ఆనందం,మండల ప్రజాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు రజాక్ అలి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చంద్రయ్య, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మనోహర్,మాజీ వైస్ ఎంపిపి స్వన్న నవీన్,నాయకులు షేక్ హాజీ బాబా, వార్డు సభ్యులు శ్రీనివాస్, కుమార్, వీరిబాబు, ఆశావర్కర్లు శైలజ, వీవోఏలు,యువనాయకులు ప్రవీణ్, రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

కసిరెడ్డిపై విమర్శలు చేస్తే ఖబర్దార్

తలకొండపల్లి అక్టోబర్2,ప్రభాతవార్త : నిజాయితి పరుడు,నిస్వార్థపర్థ పరుడు ప్రజా క్షేమం కోసం పనిచేసే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిపై నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,రఘు రాములు తీవ్రంగా హితవు పలికారు.ఖానాపూర్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివారం ఆమనగల్లులో మంత్రి హరీష్ రావు సభలో మార్కెట్ చైర్మన్ నాలాపూర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు కొంత మంది నాయకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిపై ఇష్టానూసారంగా మాట్లాడటం తగదని అన్నారు. బిఆర్ఎస్ కోసం ఎంతో కష్టపడడని రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని బిఆర్ఎస్ అధిష్టానం మోసం చేసిందని కాంగ్రెస్ గుర్తించి ఆహ్వానించిదని తెలిపారు.కల్వకుర్తికి కెఎల్ఐ కాల్వ కోసం కసిరెడినడ చేసిన పనిని రైతులు,ప్రజలు గుండెలో పెట్టుకున్నారని కసిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.సమావేశంలో శ్యాంసుందర్ రెడ్డి, రేణురెడ్డి ,పాపిరెడ్డి పాల్గొన్నారు.

బౌబౌకు బంధ విముక్తి

-ప్లాస్టిక్ డబ్బాను తొలగించి ప్రాణం పోసిన విద్యార్థి

(ప్రభాతవార్త కథనానికి స్పందన)

నందిగామ అక్టోబర్2,ప్రభాతవార్త : ప్లాస్టిక్ డబ్బాలో తలపెట్టి ఇరక్కపోయిన ప్రాణం మీదికి తెచ్చుకొని చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న శునకాన్ని ఆదివారం తాటిగడ్డ తండాకు చెందిన జెట్టావత్ అనిల్ నాయక్ అనే డిగ్రి విద్యార్థి కుక్కకు ప్రాణభిక్ష పెట్టాడు.గత నెల 27వ తేదిన నీళ్ల కోసం ప్లాస్టిక్ డబ్బాలో తలపెట్టి ఇరుక్కొని ఇబ్బందుల పాలయింది.ఆరు రోజుల పాటు తిండి లేక నీళ్లు లేక ఆగోడించింది.అయ్యోపాపం...బౌబౌ గొంతు మూగబోయింది.అనే శీర్షికతో ప్రభాతవార్తలో ప్రచురితమైంది. మానవతా మూర్తులు కక్కను కాపాడాలని పేర్కొంది.స్పందించిన యువసత్త లక్ష్మణ్ కుమార్,చాకలిధనిగుట్ట తండా,తాటిగడ్డ తండా గిరిజన పరిసరాల ప్రజలను పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు కారొబార్ శ్రీనివాస్ తెలిపారు. ఎది ఎమైన కుక్కకు ఇరుక్కున ప్లాస్టిక్ డబ్బాను తోలగించిన అనిల్ నాయక్‌ను తండావాసులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిఐటియు వినతి

ఎమ్మెల్యేను అడ్డగించి సమస్యలు విన్నవిస్తున్న ఆశా, అంగన్‌వాడీ, మద్యాహ్న భోజన కార్మికులు

యాచారం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి, శంఖుస్థాపన కార్యక్రమాలకు వెళ్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సిఐటియు నాయకులు సోమవారం యాచారం మండల కేంద్రంలో అడ్డుకున్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, మద్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, రమణ, యాదమ్మ, ప్రేమ లత, సరోజా, నీలా అండాలు, విజయలక్ష్మి, ఆశా వర్కర్ల మండల నాయకు లు ముక్తాభాయి, స్వరూప, శోభ, అలివేలు, బాలమణి, మద్యాహ్న భోజన కార్మికులు మల్లూరి సువర్ణ, నరేందర్, దేవయ్య, అచ్చమ్మ, పద్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జడ్పిటిసి ఉప్పల

తలకొండపల్లి అక్టోబర్2,ప్రభాతవార్త : సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ చేరారు.జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సంక్షేమమ పథకాలు అందించడంలో అగ్రస్థానంలో నిలిచిందని దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్,ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

-సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్

ఆమనగల్లు, అక్టోబర్02, ప్రభాతవార్త: నేతల మధ్య సమన్వయం, అభివృద్ధి కాంక్ష ఉంటేనే ఏ ప్రాంతమైనా అన్ని రంగాలలో వేగవంతంగా అభివృద్ధి సాధ్యపడుతుందని కొత్తకుంటతండా సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ అన్నారు. నాయకుల మధ్య వైశ్యమ్యాలు, ఇగోలకు స్థానం ఉండకూడదని, ఇవి ప్రజలకు తీరని నష్టం వాటిల్లడమే కాకుండా ప్రాంత అభివృద్ధి కుంటుపడడానికి కారణమవుతుందని ఆమె తెలిపారు. కొత్తకుంటతండా పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కేతావత్ శోభాచందునాయక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకలు పురష్కరించుకుని పోలెపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యంను ప్రత్యేకంగా సర్పంచ్ శోభచందునాయక్ శాలువాలతో సత్కరించి సన్మానించారు. కొత్తగా ఏర్పడిన కొత్తకుంటతండా అభివృద్ధిలో ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సహకారంలో వీరి పాత్ర మరవలేనిదని ఆమె కొనియాడారు. గడిచిన నాల్గు సంవత్సరాల కాలంలో 2.70కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. 1.50 కోట్లతో బీటీరోడ్డు, 20వేల సామర్థ్యం కల్గిన వాటర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం, గ్రామపంచాయతీ సొంత భవనం, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు నిర్మించినట్లు ఆమె వివరించారు. రాబోవు రోజులలో కొత్తకుంటతండాను మరింత అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ శోభాచందునాయక్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాన్యనాయక్, వార్డు సభ్యలు కేతావత్ సురేష్, కేతావత్ అంజి, కేతావత్ లక్ష్మి , లాల్యనాయక్, మాజీ ఎంపీటీసీ చందునాయక్ గ్రామస్థులు కేతావత్ మోత్యనాయక్, పత్యనాయక్, జైపాల్‌నాయక్, రమేశ్, లాలు, దాస్యనాయక్, కిషన్, లచ్చి, శాంతి తదితరులు ఉన్నారు.

దోనాదుల కుమార్, దోనాదుల సత్యంను సన్మానిస్తున్న సర్పంచ్ కేతావత్ శోభాచందునాయక్

స్వచ్ఛభారత్‌లో బిజెపి నాయకులు

స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 2, (ప్రభాతవార్త) :

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు దేశం మొత్తం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను బీజేపీ నాయకులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు సోమవారం మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... మహాత్మ గాంధీ ప్రపంచానికే ఆదర్శప్రాయుడని ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అహింస, సత్యం మార్గాన్ని ఆచరించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుంజ నడిపిన మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అని ఆయన కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ గాంధీ కన్నకలలను సాకారం చేయడానికే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, దేశ వ్యాప్తంగా స్వచ్ఛతలో 75 శాతం చేరుకోగలిగామని మిగతాది కూడా మనమందరం కలిసి సాధించాలని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబయ్య,, ఋషికేష్, శ్రవణ్, జె.నర్సింహ్మా, శ్రీనివాస్‌చారి, గజ్జల ప్రవీణ్, హరిభూషన్, బాస రాజు, సాయి గౌడ్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను కలిసిన గౌడ సంఘం సభ్యులు

శంకర్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మండల పరిధిలోని మహరాజ్ పేట్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం సభ్యులు సర్పంచ్‌ను కలిసి గౌడ సంఘం భవన నిర్మాణానికి స్థలం కోసం వినతిపత్రం అందజేశారు. ఇందుకు సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. నూతన గౌడ సంఘం కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రెసిడెంట్‌గా సారా మల్లేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది మధుగౌడ్, జనరల్ సెక్రటరీగా బస్వరాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా జి మహేష్‌గౌడ్, సలహాదారులుగా రవికుమార్ గౌడ్, నరేష్‌గౌడ్ ఎంపికయ్యారు. మిగిలిన సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహరాజ్ పేట్ గ్రామంలో సర్పంచ్‌ను కలిసిన నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం సభ్యులు

బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, అక్టోంబర్ 2, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ పార్టీ పాలనలో పల్లెలు అన్ని పచ్చని పంటపొలాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద, రంగంపల్లి గ్రామాల్లో రూ.3.30 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం 30 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం, రూ.25లక్షలతో దళిత కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రూ. 10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రూ.1 లక్షలతో రజక, నాయి బ్రహ్మీణ కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు, రూ.15 లక్షలతో మహిళ సమాఖ్య భవనం, రూ.15 లక్షలతో మైనార్టీ కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శంకుస్థాపనలు చేచశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పల్లె అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు.

50 మంది మైనార్టీలో బీఆర్ఎస్‌లో చేరిక.

ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయడంతో ఈ సందర్భంగా ఆయన సమాక్షంలో గ్రామంలోని సుమారు 50 మంది మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, ఆయా కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వినూత్న నిరసన

మంచాలలో మహాత్మ గాంధీ చిత్రపటానికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆశావర్కర్లు

ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం, అక్టొబర్ 2, ప్రభాతవార్త: అంగన్వాడి,ఆశా,మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియూ మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు.సోమవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి అంగన్వాడి,ఆశా,మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ...ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకపోగా సమ్మెలో ఉన్న కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుదని ఆరోపించారు.అంగన్వాడి,ఆశా,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఏలమోని స్వప్న,సిహెచ్

బాలాజీ తోడుగా రాజీనామా

బాలాజీతో ఉద్యమ నాయకులు

మాడ్గుల, అక్టోబర్2, ప్రభాతవార్త:-
తెలంగాణ ఉద్యమ నేత నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ ఠాగూర్ బాలాజీ సింగ్ ఆదివారం అధికార బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనకు తోడుగా మండలంలోని ఉద్యమా నాయకులు మాజీ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు మన్న విష్ణునేత, సోషల్ మీడియ నాయకులు పబ్బు శ్రీనివాస్‌గౌడ్, ముస్తాఫా, మాడ్గుల ఉపసర్పంచ్ మిద్ద రాములు, కంచర్ల గిరి తదితర నాయకులు సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిసి సెల్ మండల అధ్యక్షులు మన్న విష్ణునేత మాట్లాడుతూ మాడ్గుల మండలంలో తెలంగాణ ఉద్యమానికి తన పాత్ర ఉండాలని రాష్ట్ర సాధనలో కెసిఆర్, ఠాగూర్ బాలాజీ సింగ్ ప్రతి పిలుపును ముందుడి నడిపించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమ నాయకులు బాలాజీ సింగ్‌కు బిఆర్ఎస్ ఆదిష్టానం ఆదినుండి అన్యాయం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం రెండు దేశాల పొరసత్వాలను వదులుకున్నారని ఆయన అన్నారు. బాలాజీ సింగ్‌కు కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానిచారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమనాయకుల అన్యాయం చేస్తూ ఉద్యమ ద్రోయులను ప్రోత్సహిస్తుందన్నారు. బాలాజీ సింగ్‌కు అండగా ఉండడం కోసం రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తాం

-చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది వెంకటేష్

పరిగి అక్టోబర్2, ప్రభాతవార్త :
జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ బాధితులకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది వెంకటేష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది రాము అన్నారు. జన్ సాహస్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వికారాబాద్ ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బాధిత వృద్ధ తల్లిదండ్రులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అండగా ఉండి ఉచితంగా న్యాయ సలహాలు, అవసరం ఉన్నా వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కని, పెంచి విద్యాబుద్ధలు నేర్పించిన తల్లిదండ్రులను వృద్యాప్యంలో కొందరు పిల్లలు సరిగ్గా ఆదరించటం లేదని ఆస్తుల కోసం వారిపై దాడులు చేస్తున్నారని వారి రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 2007 లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం తెచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొంబాయ్ నాగేష్, చెన్నారెడ్డి, శివలింగం, క్రిష్ణ, మాణిక్య ప్రభు, నవాజీ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఎండి, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 2, ప్రభాతవార్త: సిఎం రిలిఫ్ ఫండ్ పేదలకు వరమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దేముల్ మండల పరిధిలోని 18 మంది లబ్దిదారులకు రూ.12 లక్షల 14 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే సిఎం కేసిఆర్ లక్ష్యమని అన్నారు. నిరుపేదలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని, అందుకు అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాండు నాయక్, చంద్రప్ప, రమేష్, కోటపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ శిల్పి, పెద్దేముల్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు దివై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

రక్తదాన శిభిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.

తాండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త :
రక్తదానం ప్రాణదానంతో సమానమని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతిని, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని బాలాజీ మందిర్‌లో ఆర్యవైశ్య యువజన సంఘం, లయన్స్‌క్లబ్ తాండూరు శాఖ, మార్వాడి యువమంచ్ ఆద్వర్యంలో సంయుక్తంగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మందికి ప్రాణదానం చేసినవారమవుతామని అన్నారు. ప్రతి ఒక్కరు కర్తదానం చేసేందకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరంలో సుమారు 75మంది యువకులు, దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసినట్లు ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయ్యూం), ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు మంకాల రాఘవేందర్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారీ లయన్స్‌క్లబ్ తాండూరు శాఖ, మార్వాడి యువమంచ్, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు మన్మోహాన్ సారడా, భువనప్ప, రొంపల్లి సంతోష్ కుమార్, కోట్రీక శ్రీకాంత్, దీపక్ గగరాణి, పవన్‌సోని, దినేష్ పర్తాని తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను సోమవారం రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసిన దృశ్యం

చౌడపూర్ మండలంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గాంధీజయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గాంధి జయంతి వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహత్ముడికి నివాళులర్పిస్తున్న నేతలు

పూడూరు మండలం మంచన్‌పల్లి గ్రామంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న సర్పంచ్ ఆంజనేయులు, తదితరులు

గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



దారూర్ మండల పరిధిలోని పిసిఎం తండా గ్రామపంచాయతీ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

చౌడాపూర్ మండలంలో

చౌడపూర్ అక్టోబర్2, ప్రభాతవార్త : గాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో గాంధీజి విగ్రహానికి సర్పంచ్ రంగారెడ్డి నివాళులర్పించారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో వృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా దేశానికి గాంధీజీ అందించిన సేవలను స్మరించుకు న్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ శివ కుమార్, పంచాయతీ రాజ్ కార్యదర్శి వెంకట్, వార్డు సభ్యులు పరిగి అశోక్, యాదయ్య, కృష్ణయ్య, రమేష్, యువజన సంఘాల నాయకులు వెంకటేష్, నరేష్ ,ముబిన్, రాము, అశోక్, యాదయ్య, నరేష్, సంపత్ పలు గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, నాయులు పలు గ్రామాలలో నివాళులర్పించారు.

బొంరాస్‌పేట్ మండలంలో...

బొంరాస్‌పేట్, అక్టోబర్2, ప్రభాతవార్త ః జాతిపిత మహత్మగాంధీ జయంతి వేడుకలు బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల విద్యావనరుల కేంద్రం అవరణలో టీవివి నాయకులు రవీందర్‌గౌడ్ అధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం అవరణలో ప్రజాప్రతినిధులు, నాయకులు గాంధీ విగ్రహంకు పూలమాలవేసి మహత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహత్మగాంధీ జీవితం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారిపై అయన అహింస మార్గంలో పోరాటం చేయడంతో కూడా విజయం సాధించవచ్చు అని నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, వేణుగోపాల్, కాంగ్రేస్‌పార్టీ నాయకులు నర్సిములు గౌడ్, జయకృష్ణ ,రాజేష్‌రెడ్డి, దేశ్యా నాయక్, సంతోష్ కుమార్, కిష్టప్ప, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధారూర్ మండలంలో...

ధారూర్ అక్టోబర్2, ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పిసిఎం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి శివ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలంలో...

పూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ కన్నకలలను సకారం చేసేదిశగా ప్రతిఒక్కరు కృషి చేయాలని సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, లక్కం ఆంజనేయులు నవ్యా నర్సింహ్మరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 153వ జయంతీ సందర్భంగా సోమవారం పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడ, మంచన్‌పల్లి, పూడూరు తదితర గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు. అదేవిదంగా పూడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మరెడ్డి, ఉప సర్పంచ్ టి.రాజేందర్, నాయకులు దేవనోనిగూడెం వెంకటయ్య, లక్కం సత్యనారాయణ ,అనంతరాములు వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో...

పెద్దేముల్, అక్టోబరు 2, ప్రభతవార్త: జాతిపిత మహత్మ గాంధి ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని మండల ఆర్ఐ రాజురెడ్డి అన్నారు. సోమవారం గాంధి జయంతిని పురస్కరించుకొని మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్దేముల్ గాంధి చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన గాంధి జయంతి వేడుకలలో పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, జిల్లా మహీళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్, సీనియర్ నాయకులు న్యాయవాది ఎల్లారెడ్డి, నసీర్, వెంకటయ్య, యండి రియాజ్ పాల్గొన్నారు.

తాండూరు మండలంలో...

తాండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త : మహాత్ముల త్యాగాలను మరువలేమని ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. జాతిపిత మహత్మగాంధీ, లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి వేడుకలు తాండూరులో ఘనంగా జరుపుకొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న మమాత్ముని విగ్రహానికి వివిద రాజకీయ పార్టీ నేతలు, స్వచ్ఛంద సేవ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహత్మగాంధీ, లాల్ బహాదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయ్యూం), నాయకులు శ్రీశైలంరెడ్డి, పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారీ, బంటారం సుధాకర్, జుబేరల్ లాల, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిదంగా గాంధీ చౌక్‌లోని మహత్ముని విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహత్మగాంధీ, లాల్ బహాదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిగి సబ్ జైల్‌లో...

పరిగి అక్టోబర్ 2, ప్రభాతవార్త : గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పరిగి సబ్ జైల్ వద్ద జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పరిగి మండల విద్యాధికారి హరీష్ చందర్, పరిగి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి వైష్ణవి ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....జైళ్లలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని ముఖ్యంగా నాణ్యమైన భోజనం, చదువు రాని ఖైదీలకు చదువు నేర్పించడం, బ్యాంకు ఖాతాలు లేని ఖైదీలకు బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవా సంస్థ ద్వారా బెయిలు మంజూరు చేయించడం ,శారీరక ఆరోగ్యం కోసం పిటి పరేడ్, యోగ చేయించడం ,వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు, మానసిక ఉల్లాసం కోసం గేమ్స్ ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ శివ రాజు, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ శ్రీను, హరి కృష్ణ, పరమయ్య, ప్రదీప్, విద్యావాలంటీర్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొడంగల్ మండలంలో...

కొడంగల్, అక్టోబర్ 2ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక వడ్డర్‌గల్లీలో గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అంతకుముందు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పాండు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, లయన్స్‌క్లబ్ సెక్రటరీ దాసప్ప యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్, బీసీ సంఘం నాయకులు భీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ మండల పరిధిలో ...

గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని హస్నాబాద్, పర్సపూర్, రుద్రారం, రావులపల్లి తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పర్సపూర్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సయ్యద్ అంజద్ తదితరులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

గతంలో మోసపోయాం.. ఇప్పుడు మళ్లీ మోసపోలేం..

- ప్రజలు కోరుకున్న వ్యక్తికి టిక్కెట్
- కేఎల్ఆర్ అంటే తాండూరు ప్రజలకు అభిమానం
- పార్టీలోకి ఎవరు వచ్చినా ఆహ్వానిస్తాం..
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు.

తాండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త :
తాండూరు ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడికి, తాండూరు ప్రజల సేవకులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. గతంలో వలస వాదులను నమ్మి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలము మోస పోయామని.. ఇప్పుడు మళ్లీ మోసపోలేమని తేల్చి చెప్పారు. సోమవారం తాండూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తంచంద్, జనార్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు హబీబ్‌లాల, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారం రోజులుగా తాండూరులో టిక్కెట్ తమకే అంటూ వస్తున్న ప్రచారాన్ని ఖండించారు. పార్టీ అధిష్టానం సర్వే ఆధారంగానే తాండూరు ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకులకు, పార్టీ సేవకులకు టిక్కెట్ కేటాయిస్తుందని చెప్పారు. గత వారం రోజుల క్రితం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ సంపత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డిలను స్వాగతిస్తునామని అన్నారు. పార్టీ టిక్కెట్ తమకే అంటూ తప్పుడు ప్రచారం చేసి ప్రజలను, కార్యకర్తలను అమోమయానికి గురిచేయవద్దని సూచించారు. అధిష్టానం టిక్కెట్ ఎవరికి ఇచ్చినా కలిసి పనిచేద్దామని తెలిపారు. కేఎల్ఆర్ అంటే తాండూరు ప్రజలకు ఎంతో అభిమానమని చెప్పారు. తాండూరు ప్రజలు కేఎల్ఆర్‌ను కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల అభిష్టం మేరకు కేఎల్ఆర్ పేరు ప్రతిపాధించామని చెప్పారు. తాండూరు కాంగ్రెస్ టిక్కెట్ పార్టీ అధిష్టానం నిర్ణయమేనని అన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపిస్తామని తెలిపారు. తెరపైకి కొత్తగా జిల్లా డీసీసీబీ చైర్మన్ మనోహార్‌రెడ్డి పేరు వినిపిస్తుందని. తాండూరు టిక్కెట్ మనోహార్‌రెడ్డికి కేటాయిస్తున్నారని ప్రచారం జరుగుతుందని అన్నారు. అలాంటి ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు, కుటుంబసభ్యులు నమ్మవద్దని తెలిపారు. మనోహార్‌రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సన్నిహితుడని, వ్యాపార భాగస్వామిగా ఉన్నారని అన్నారు. అలాంటి వ్యక్తికి టిక్కెట్ కేటాయించినా మళ్లీ బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమని తెలిపారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తింస్తుందని అన్నారు. పార్టీ అధిస్టానం సర్వే అధారంగా తాండూరు ప్రజలు ఆధరించి, గెలిపించే నాయకులకు టిక్కెట్ కేటాయించాలని, కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింలు, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత, నాయకురాలు శోభారాణి, యువజన కాంగ్రెస్ నాయకులు బంటు వేణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత నూతన కమిటీ ఏర్పాటు

హస్నాబాద్ గ్రామ దుర్గామాత నూతన కమిటీ సభ్యులు

కొడంగల్, అక్టోబర్ 2ప్రభాతవార్త
మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో దుర్గామాత నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దుర్గామాత నూతన కమిటీ గౌరవ అద్యక్షులుగా సర్పంచ్ బి.పకీరప్ప, అద్యక్షులుగా కిషన్‌జీ, ఉపాద్యక్షులుగా దుద్యాల అంజిలప్ప, ప్రధాన కార్యదర్శిగా తుర్పు తిరుమలేష్, ఉపకార్యదర్శిగా కక్కునూరీ ఆనందు, కోషాధికారిగా కె.నరక్స్‌నగౌడ్, ఉపకోషాధికారిగా సీ.అంజీ, సాంస్కృతిక కార్యదర్శిగా డి.అశోక్, ఎల్, అశోక్, నరేష్, సుదర్శన్, సంజీవ, శివకుమార్‌లతో పాటు భజన మండలి సభ్యులు ఎస్.వెంకట్, నర్సిములుటీ.రాజు, సంజప్ప, ఎస్.రాములు, సలహదారులుగా లక్ష్మారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, సిద్దిలింగప్ప, మధుసుదన్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, హన్మయ్య, ప్రకాష్‌లు ఎన్నికైనట్లు ప్రకటించారు.

మీడియా చట్టాన్ని అమలు చేయాలి

గాంధీజి కి నివాళ్ళు అర్పించి ఆందోళన చేస్తున్న టీయూడబ్ల్యూజే-ఐజేయూ నాయకులు

వికారాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి, ప్రత్యేకంగా మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎం.వైద్యనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతిని దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా శాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో అందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులను వెంటనే పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సొంతింటి కల కలగానే మిగిలిపోయిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె,శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ, కోశాధికారి కె.రాఘవేందర్, కార్యదర్శి డి.మహేందర్, కార్యవర్గ సభ్యుడు డి.ఆనంద్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జాకా వెంకటేష్, కోశాధికారి అశోక్, యూనియన్ నాయకులు పి.చుక్కయ్య, ఎండి షఫీ, ఎం.శేఖర్, ప్రమోద్, కృష్ణ, ప్రశాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణంలో..

కొడంగల్, అక్టోబర్ 2ప్రభాతవార్త : దేశంలో మీడియా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని టీయూడబ్ల్యుజే రాష్ట్ర నాయకులు ఎల్.శ్రీకిషన్‌రావు డిమాండ్ చేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశ వ్యాప్తంగా అందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం కొడంగల్‌లో టీయూడబ్ల్యుజే సంఘం జర్నలిస్టులు పట్టణంలోని వడ్డర్‌గల్లీలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాయంలో రికార్డు అసిస్టేంట్ గోపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే రాష్ట్ర నాయకులు కిషన్‌రావు మాట్లాడుతు దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయడంతో పాటు ప్రత్యేక మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టులకు స్వంత ఇంటి కల సాకారం కాలేదన్నారు. అనునిత్యం ప్రజా సమస్యలను వెలికి తీస్తు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జర్నలిస్టులు కానుకుర్తి రమేష్, అర్గె అనంతప్రసాద్, కత్తి ప్రభాకర్, నరేందర్, రాకేష్, గోపాల్, నరేష్, నర్సిములు, ఉమాపతిగౌడ్, సంజీవ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్వినియోగానికి పాల్పడ్డ డబ్బులు రికవరీ చేయరా?

**-పంచాయతీ ట్రాక్టర్‌ను కాంట్రాక్ట్ పనులకు ఎందుకు వాడుతున్నారు !